అధ్యయనాలకు నల్లగొండ చక్కని వేదిక

● ప్రొబెషనరీ అధికారుల సమావేశంలో కలెక్టర్ నారాయణరెడ్డి

ట్రైనీ అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

నల్లగొండ, అక్టోబర్ 21: రాష్ట్రంలోనే నల్లగొండ అతి పెద్ద జిల్లా కావటంతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యాయనాలకు చక్కని వేదికగా ఉందని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించిన 21 మంది ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం జిల్లా కేంద్రానికి వచ్చింది. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ వారితో సమావేశమై మాట్లాడారు. జిల్లాలో ప్రొబేషనరీ అధికారులు అన్ని విధాలుగా అధ్యయనం చేయవచ్చని, వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. డీఏఓ శ్రవణ్‌కుమార్, ఉద్యానవన శాఖ డీడీ సాయిబాబు వ్యవసాయం, ఉద్యాన పంటలపై వివరించారు. బృందంలో ఐఏఎస్, ఐపీఎస్, పోస్టల్ అధికారులు ఉండగా వారు ఈ నెల 24 వరకు పీఏపల్లి మండలం రంగారెడ్డిగూడెం, చింతపల్లి మండలం జర్పుల తండా, దేవరకొండ మండలం కర్నాటిపల్లి, కొండమల్లేపల్లి మండలం ఇస్లావత్ తండా గ్రామాల్లో, 25న ఆయా మండలాల్లోని మేజర్ గ్రామ పంచాయతీల్లో, 26,27న దేవరకొండ, నాగార్జునసాగర్ మున్సిపాలిటీల్లో అధ్యయనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇండస్ట్రియల్ జీఎం కోటేశ్వర్‌రావు, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

అనంతరం గ్రీవెన్స్‌లో భాగంగా కలెక్టర్ పలువురి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

ప్రతి ఫిర్యాదుదారుడికి భరోసా కల్పించాలి

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

బాధితుడితో మాట్లాడుతున్న ఎస్పీ

నీలగిరి, అక్టోబర్ 21: పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తామని నమ్మకం, భరోసా కల్పించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. సుమారు 25 ఫిర్యాదులు రాగా వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రీవెన్స్‌లో భార్యాభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపై ఫిర్యాదుల వచ్చినట్లు తెలిపారు.

అధ్యాపకులంతా వర్సిటీ క్వార్టర్లలో ఉండాలి

● న్యాక్ ఏ గ్రేడ్ లక్ష్యంగా పనిచేయాలి : ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, అక్టోబర్ 21: మహాత్మాగాంధీ యూనివర్సిటీలో స్టాఫ్ కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను అధ్యాపకులకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, వారంతా క్వార్టర్స్‌లోనే ఉండాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. వర్సిటీలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న అధికారులు, అధ్యాపకులు, సిబ్బందితో సోమవారం మధ్యాహ్నం ఎంజీయూ ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ న్యాక్ గ్రేడ్ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అధ్యాపకులు సమయ పాలన పాటించాలని, బోధనతోపాటు పరిశోధనలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచాలన్నారు. అన్ని విభాగాల్లో విద్యార్థుల హాజరు శాతం ఉన్నత విద్యామండలి నిబంధనలమేరకు 75 శాతం ఉండాలన్నారు. గతంలో మాదిరిగానే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి, సీఓఈ ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ సీఈఓ లక్ష్మీప్రభ, హాస్టల్స్ డైరెక్టర్ దోమల రమేశ్, ఐక్యూఏసీ డైరెక్టర్ మిర్యాల రమేశ్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆకుల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేట్ పి.మద్దిలేటి, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ హరిశ్‌కుమార్, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ మారం వెంకటరమణారెడ్డి, సుధారాణి, అరుణప్రియ, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి

● డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

నీలగిరి, అక్టోబర్ 21 : జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చేలా కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో దేవరకొండ సబ్ డివిజన్ వైద్యారోగ్యశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో గర్భిణులకు వైద్యసలహాలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై పీహెచ్‌సీల వారీగా సమీక్షించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేశ రవి, పోగ్రామ్ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

SRI VENKATESHWARA COLLEGE OF EDUCATION
(Recognized by NCTE, Affiliated to Mahatma Gandhi University)
Kondamallepally Village & Mandal, Nalgonda Dist. Telangana
Contact Numbers: 8790184258

B.Ed SPOT ADMISSIONS 2024-2025

The following candidates who took admission in our college through TS Edcet-2024 counseling. Have not yet reported for admission, they are required to report on or before 28-10-2024 by 4 PM otherwise their seats will be treated as cancelled.
Note: Spot Admission will be conducted on 29/10/2024 by 10:00 AM

S.No.	RANK	H.T.No.	NAME	DETAILES OF VACANCY
D1	19042	2425111386	Gotte Swathimuthyam	VCDK-Maths-OU-SC-Female
D2	17516	2415501113	Kethavath Hanumanth	VCDK-PHY-SCI-OU-ST-Male
D3	24464	2415706013	Lavudya Kavya Sree	VCDK-PHY-SCI-OU-ST-Female
D4	18463	2425101469	Mogilamoni Srikanth	VCDK-Social-OU-BC-D-Male
D5	20020	2415308061	Pasula Heaven	VCDK-Social-OU-SC-Male
D6	25477	2425603028	Nakirekanti Nagarjuna	VCDK-Social-OU-SC-Male
D7	27513	2416701099	Bolli Sravani	VCDK-Social-OU-ST-Female
D8	28269	2416604072	Gaddam Vasudha	VCDK-Social-OU-SC-Female

Note: All vacancies will be filled (not filled in counseling seats also) through spot admission as per the guideline issued by the CONVENOR-Edcet-2024 spot admission at the college premises on 29/10/2024 between 10:00 AM to 5 PM Candidates who are qualified in TS-Edcet 2024 to attend the Spot admission along with all original certificates prescribed fee.
Sd/- PRINCIPAL

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

SSC సర్టిఫికెట్ పోయినది
మచ్చ అనిత, S/o. సైదులు, నాకు సంబంధించిన ఒరిజినల్ SSC సర్టిఫికెట్ LB నగర్ నుండి గడ్డిపల్లికి బస్సులో ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్రదించగలరు.
సంప్ర॥ 9177845001

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

పది రోజుల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు నీళ్లు

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఖాజీరామారంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ రూరల్, అక్టోబర్ 21: రాబోయే పది రోజుల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును నీటితో నింపనున్నట్లు, కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ మండలంలోని ఖాజీరామారం గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ డీ-39 కాల్వను యంత్రాల ద్వారా శుభ్రం చేయించినట్లు చెప్పారు. ఖాజీరామారం గ్రామానికి 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుంచి మరో 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. 24 నెలల్లో ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. కోటీ రూపాయలతో పావురాల గూడేనికి రహదారి మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో నల్లగొండ ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి, డీపీఓ మురళి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, తిప్పర్తి మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా, భద్రయ్య, ధనలక్ష్మి, గోలి కృష్ణ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

మాడ్గులపల్లి : మండల కేంద్రంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9 నాటికి పెండింగ్ ఉన్న రైతులకు రుణ మాఫీ చేస్తామన్నారు. మూసీ నది పునరుజ్జీవానికి ప్రభుత్వం పూనుకుంటే ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయన్నారు. మండల కేంద్రంలోని మూడెకరాల ప్రభుత్వ స్థలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు టెండర్లు పిలిచి త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. మాడ్గులపల్లి నుంచి మామిడాల వరకు డబుల్‌రోడ్డు పనులను ప్రారంభించామని, రానున్న రోజుల్లో చిరుమర్తి నుంచి సూర్యాపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్, ఎంపీడీఓ స్వామి, తాసీల్దార్ పద్మ, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, నరసింహ, సైదిరెడ్డి, వెంకన్న, నరేశ్, పురుశోత్తంరెడ్డి, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, సిద్ధార్థరెడ్డి పాల్గొన్నారు.

యాదాది పవర్‌ప్లాంట్‌లో ఇండ్లు కోల్పోయిన వారికి ఉద్యోగాలు

● సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

మిర్యాలగూడ, అక్టోబర్ 21: దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి పవర్‌ప్లాంట్ నిర్మాణ సమయంలో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగాలు కల్పించే ప్రక్రియ చేపడుతున్నట్లు సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో 169 మంది ఇండ్లు కోల్పోయారని, వారందరికీ పరిహారం అందించి రీహాబిటేషన్ సెంటర్లకు తరలించినట్లు చెప్పారు. 169 మంది ఇండ్లు కోల్పోయిన వారు ఉండగా తొలి విడుతగా 133 మంది కుటుంబాల నుంచి ఒక్కొక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆయా కుటుంబాల వారు అందరి అంగీకార పత్రంతో పాటు విద్యార్హతల ధ్రువపత్రాలను ఈ నెల 22 నుంచి వారం రోజుల పాటు దామరచర్ల తాసీల్దార్ కార్యాలయంలో అందించాలని సూచించారు. విద్యార్హతలను బట్టి పవర్‌ప్లాంట్ అధికారులు ఉద్యోగ అవకాశం కల్పిస్తారన్నారు. సమావేశంలో పవర్ ప్లాంట్ ఈఈ జయరాంరెడ్డి, తాసీల్దార్లు హరిబాబు, జవహర్‌లాల్, కార్యాలయ డీఎఓ శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

డిసెంబర్ 3, 4 తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలు

● పార్టీ రాష్ట్ర నాయకుడు రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 21: డిసెంబర్ 3, 4 తేదీల్లో మిర్యాలగూడలో సీపీఎం జిల్లా 21వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2న మిర్యాలగూడలో 10వేల మందితో ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభల జయప్రదానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని లేక పోతే ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ, కందాల ప్రమీల, బండ శ్రీశైలం, సయ్యద్ పాషా, నాగిరెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీశ్చంద్ర , సలీం పాల్గొన్నారు.

డిసెంబర్ 20,21 తేదీల్లో ఎన్జీలో జాతీయ సెమినార్

రామగిరి, అక్టోబర్ 21: నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో డిసెంబర్ 20, 21న నిర్వహించే జాతీయ సెమినార్ పోస్టర్లను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ ఆవిష్కరించారు. స్థిరమైన అభివృద్ధి – అవకాశాలు, సవాళ్లు' అంశంపై సెమినార్ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అధ్యాపకులు పరిశోధనా పత్రాలు సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు పరంగి రవికుమార్, మల్లేశం, సీఓఈ బి.నాగరాజు పాల్గొన్నారు.

ఆర్టీసీలో బస్టాండ్లలో మడిగెల నిర్వహణకు టెండర్లు

నల్లగొండ సిటీ అక్టోబరు 21 : నల్లగొండ రీజియన్ పరిధిలోని పలు ఆర్టీసీ బస్టాండ్లలో ఖాళీగా ఉన్న మడిగెలను అద్దెకిచ్చేందుకు టెండర్లు నిర్వహించనున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మడిగెలతో పాటు ఖాళీ స్థలాలు, క్యాంటీన్, వాహన పార్కింగ్, లాజిస్టిక్ సర్వీస్, సెల్‌ఫోన్ టవర్ల కోసం అద్దె ప్రాతి పదికన టెండర్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దాంతో పాటు రీజియన్ పరిధిలోని ఆరు డిపోల్లో పెట్రోల్ బంక్‌ల నిర్వహణ కోసం ఎన్ఓసీ తెచ్చుకొని బంకులు నడుపుటకు సర్వీస్ ప్రొవైడర్ల నియామకానికి, ప్రధాన రోడ్లకు ఆనుకొని ఉన్న స్థలాలాల్లో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న షాపుల కోసం అంచనాలు పొందడానికి ఔట్ సోర్సింగ్ ద్వారా టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్ ద్వారా టెండరు ఫారాలు డౌన్‌లోడ్ చేసుకొని టెండర్లు వేయాలని కోరారు. వివరాలకు https:// tgsrtc.telangana.gov.inను సందర్శించాలని కోరారు.

కంఠమహేశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం

శాలిగౌరారం, అక్టోబర్ 21 : మండలంలోని తిరుమలరాయినిగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందించారు. సోమవారం గ్రామంలో గౌడసంఘం ప్రతినిధులకు చెక్కును అందించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి

రైతులకు ఇబ్బందులుంటే సమాచారం అందించాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్/కేతేపల్లి/నార్కట్‌పల్లి, అక్టోబర్ 21 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. నకిరేకల్ మండలంలోని టేకులగూడెం, వల్లభాపురం, ఓగోడు, నెల్లిబండ, గోరెంకలపల్లి, నార్కట్‌పల్లి మండలంలోని చిప్పలపల్లి,బాజకుంట, బెండలపహాడ్ గ్రామాలతో పాటు కేతేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, డీటీ సీఎస్ జ్యోతి, ఏఓ ఎండీ జానిమియా, సెంటర్ల ఇన్‌చార్జిలు నగేశ్, సైదులు, శ్రీకాంత్, కేతేపల్లిలో తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం యాదమ్మ, మాజీ ఎంపీపీ పి.శేఖర్, మాజీ జడ్పీటీసీ కోట మల్లికార్జునరావు, నాయకులు గుత్తా మాధవరెడ్డి, బొజ్జ సుందర్, ఇందిరాదయాకర్‌రెడ్డి, సాల్మన్, షేక్ లతీఫ్, ఎడ్ల రమేశ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

చిట్యాల : ధర్మారెడ్డిపల్లి కాల్వ ద్వారా శివనేనిగూడెం మహాలింగం చెరువునకు నీరు చేరుతుండటంతో సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

వేములపల్లి, అక్టోబర్ 21: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకుగాను ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అందించిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సల్కునూరు పీఏసీఎస్ కేంద్రంలో నాబార్డ్ నిధులు రూ.24.33లక్షలతో నిర్మించిన గోదామ్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శారదాదేవి, తాసీల్దార్ సాదత్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, రావులెల్లారెడ్డి, చిరుమర్తి కృష్ణయ్య, తమ్మడబోయిన అర్జున్, మాలి కాంతారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పృధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ కార్యవర్గం రైతులకు సేవలందించాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), అక్టోబర్ 21 : మార్కెట్ కమిటీ చైర్మన్, పాలక మండలి సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగిన పాలకవర్గం మొదటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం నేరేడుగొమ్ము మండలంలోని పేర్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునామాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, డైరెక్టర్లు, కార్యదర్శి వ్యవసాయశాఖ ఏడీ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

● సీడీపీఓ తూముల నిర్మల

నీలగిరి, అక్టోబర్ 21 : అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే పౌష్టికాహారం విషయంలో జాగ్రత్త వహించాలని, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని సీడీపీఓ తూముల నిర్మల సూచించారు. నల్లగొండ పట్టణంలోని ప్యార్సాబాగ్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. చిన్నారులతో మాట్లాడి వారు నేర్చుకుంటున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్‌కు చిన్నారులు వచ్చేలా చూడాలన్నారు. ఆమె వెంట సూపర్‌వైజర్ జయమ్మ, అంగన్‌వాడీ టీచర్ నస్రీన్ సిబ్బంది ఉన్నారు.

బోనస్ రాకపోతే మా ఇంటికి రండి : డీఎస్ఓ

నకిరేకల్, అక్టోబర్ 21 : సన్నాలకు రూ.2500 కోట్లు పక్కకు పెట్టామని, రైతులకు ఎవరికైనా బోనస్ రాకపోతే నల్లగొండలోని తన ఇంటికి ఎప్పుడైనా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని డీఎస్ఓ వెంకటేశ్వర్లు రైతులకు భరోసా ఇచ్చారు. నకిరేకల్ పరిధిలోని చీమలగడ్డ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం డీఎంసీఎస్ జె. హరీశ్‌తో కలిసి పరిశీలించారు. క్వింటాకు రూ.2,320తో పాటు బోనస్ రూ.500 వెంటనే రైతుల ఖాతాలో జమ అవుతాయన్నారు. 33 సన్నరకాలు గుర్తించామని, ఇతర సన్నరకాలను వెరిపై చేసి తీసుకుంటామని హామీనిచ్చారు. జిల్లాలో 286 కేంద్రాలను ప్రారంభించామని, అందులో 70 కేంద్రాలను సన్నధాన్యం కొనుగోలుకు కేటాయించామని చెప్పారు. ఆక్యూ వెదర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే వర్ష సమాచారం తెలుస్తుందన్నారు. ఆయన వెంట డీటీసీఎస్ జ్యోతి ఉన్నారు.

పోలీస్ అమరులకు నివాళి

కట్టంగూర్, అక్టోబర్ 21 : పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కట్టంగూర్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అయిటిపాములలో ఉన్న పోలీస్ అమరుడు చౌగోని నాగరాజు విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, నాయకులు రెడ్డిపల్లి సాగర్, బెజవాడ సైదులు, మర్రి రాజు, ముక్కాముల శేఖర్, వెంకట్‌రెడ్డి, బొజ్జ శ్రీను, రెడ్డిపల్లి స్వామి, అంజన్‌కుమార్, మిటపట్లపల్లి శివ, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పోలీస్ అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమా మహేశ్, తాళ్ల శ్రీధర్, కృష్ణకిశోర్, అమర్, భాస్కర్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

సీలింగ్ భూములు స్వాధీనం : తాసీల్దార్

దామరచర్ల, అక్టోబర్ 21: మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆక్రమణలకు గురైన 23.36 ఎకరాల సీలింగ్ భూముల పట్టాలను రద్దుచేసి స్వాధీనం చేసుకున్నట్లు తాసీల్దార్ జవహర్‌లాల్ తెలిపారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ కొత్తపల్లి రెవెన్యూ గ్రామ పంచాయతీ(తాళ్లవీరప్పగూడెం) గ్రామంలోని 66 సర్వేనెంబర్‌లోని 15.6 ఎకరాలు, 67 సర్వేనంబర్‌లో 8.30 ఎకరాల భూమిని కొంతమంది ఆక్రమించి పట్టాలు చేయంచుకోగా 1997లో కోర్టు ఆదేశాల మేరకు అప్పటి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారని, కాన